# రజకుల సమస్యల పరిష్కారానికై ధర్నా



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న రజకులు

**విజయనగరం, 3-10-16 :**

ఊటగెడ్డచాకిరేవు (విజయనగరం) స్థలాలను కబ్జాచేసే ప్రయత్నాలను అరికట్టాలని రజకులపై దౌర్జన్యశక్తుల ఆగడాలను అరికట్టి రజకులకు రక్షణ కల్పించాలని, రజకుల సమస్యలపట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ 3-10-16న కలెక్టర్ ఆఫీసు వద్ద రజకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. చాకిరేవు స్థలాలు కాపాడాలని, చాకిరేవులను రికార్డుల్లో నమోదు చేయాలని, చాకిరేవుల కబ్జాదారులపై కేసులు రిజిస్టర్ చేయాలని నినదించారు.

అనంతరం కలెక్టరుకు వినతిపత్రం అందించారు. ప్రదర్శనగా ఆర్‌డీవో ఆఫీసు వద్దకు వెళ్ళి ధర్నా జరిపి వినతిపత్రం అందించారు. ఈ ధర్నాలో రజక సంఘం నాయకులు కొత్తకోట పాపారావు. మద్ది పైడిరాజు, గుర్జాపు సత్యారావు, ముత్యాల పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

oooooo